నామినేషన్ పత్రాలతో బాజిరెడ్డి పూజలు

పూజలు చేస్తున్న ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

సారంగాపూర్, ఏప్రిల్ 19 : బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేసేముందు తన కుటుంబసభ్యులతో కలిసి పూజలు చేశారు. తన ఇంట్లో వేంకటేశ్వర స్వామి, మహాలక్ష్మీ ఆలయంలో నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బాజిరెడ్డిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో బాజిరెడ్డి సతీమణి వినోద, కుమారుడు అజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు వినోద్‌కుమార్, శ్రీకాంత్ చారి, నర్సింహాచారి, గొడుగు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా పరిశీలన

వర్ని, ఏప్రిల్ 19 : మండలంలోని సత్యనారాయణపురం, కోటయ్య క్యాంప్, సేవాలాల్ తండాలో తాగునీటి సరఫరాను ఎంపీడీవో వెంకటేశ్వర్ శుక్రవారం పరిశీలించారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిలుకు సూచించారు. మిషన్ భగీరథ నీరు సకాలంలో సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాత్విక పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఘన్‌పూర్ గ్రామ అధ్యక్షుడిగా శ్రీమన్నారాయణ

చందూర్, ఏప్రిల్ 19 : మండలంలోని ఘన్‌పూర్ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా శ్రీమన్నారాయణను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీకి మంచి పేరు తెచ్చేలా, నాయకులను కలుపుకొని పనిచేస్తానని శ్రీమన్నారాయణ అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

ధర్పల్లి, ఏప్రిల్ 19 : మండల కేంద్రానికి చెందిన డొక్కా ప్రియదర్శిని అనే యువతి ఈ నెల 19 నుంచి కనిపించడం లేదని ఎస్సై విక్రమ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ఇంట్లో చూడగా కనిపించలేదని, బంధువులు ఇండ్లలో సంప్రదించినా ఆచూకీ లభించకపోవడంతో ఆమె తండ్రి డొక్కా రాములు శుక్రవారం తమకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

బోధన్‌లో అగ్ని ప్రమాదం

శక్కర్‌నగర్, ఏప్రిల్ 19: బోధన్ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ వెనుక ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. పోలీస్ స్టేషన్ వెనుక, మధ్యలో పలువురు చెత్తా చెదారం వేయడంతో, చెత్తకు నిప్పంటుకుని మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఈ సంఘటనలో ఎలాంటి ఆస్తినష్టమూ వాటిల్లలేదని అగ్నిమాపకశాఖ అధికారి గంగాదాస్ తెలిపారు.

398 పశువులకు టీకాలు

మాక్లూర్, ఏప్రిల్ 19: మండలంలోని చిన్నాపూర్ గ్రామంలోని 398 పశువులకు శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి ఉమాసాహెర్ తెలిపారు. కార్యక్రమంలో వీఎల్‌వో వినీత, వీఏ అహ్మద్ పాషా, గోపాలమిత్ర సుధీర్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కోటగిరి, పాతంగల్‌లో బీఆర్ఎస్ రోడ్ షో

- బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి
- బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి పిలుపు

ఎక్లాస్‌పూర్‌లో మాట్లాడుతున్న బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి

కోటగిరి/రుద్రూర్, ఏప్రిల్19 : కోటగిరి, పొతంగల్ మండల కేంద్రాల్లో మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ శనివారం (నేడు) రోడ్ షో నిర్వహించనున్నట్లు డీసీసీబీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం భాస్కర్ రెడ్డి తెలిపారు. కోటగిరి మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో, రుద్రూర్ మండలకేంద్రంలోని శశిరేఖ గార్డెన్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యకర్తలకు అండగా ఉంటామని, ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. రుద్రూర్‌లో సాయంత్రం రోడ్ షో ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, బైక్ ర్యాలీ ద్వారా స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఎక్లాస్‌పూర్‌లో నిర్వహించిన సమావేశంలో జడ్పీటీసీ శంకర్‌పటేల్, మాజీ సర్పంచులు, నాయకులు, రుద్రూర్‌లో నిర్వహించిన సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు నారోజి గంగారాం, ఎంపీపీ అక్కపల్లి సుజాతా నాగేందర్, వైస్ ఎంపీపీ సాయిలు, కోఆప్షన్ సభ్యుడు మస్తాన్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ సంగయ్య, విండో చైర్మన్ సంజీవ్‌రెడ్డి, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, కార్యదర్శి బాలరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ సంజు, అంబం మాజీ సర్పంచ్ కోర్వ భాగ్య, పట్టెపు రాములు, దోవిందరావు, నాగేందర్, రమేశ్, సురేశ్, సులేమాన్‌నగర్ మాజీ సర్పంచ్ ఖాదర్, కౌలాస్ గంగాధర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు

- అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించిన అధికారులు

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు

వినాయక్‌నగర్/ ఇందల్వాయి/ ఆర్మూర్ టౌన్, ఏప్రిల్ 19 : తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆయా శాఖల అధికారులు జిల్లా ప్రభుత్వ దవాఖానలో వైద్యసిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణపై శుక్రవారం అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్‌లో మంటలు చెలరేగడం, విద్యుత్‌షార్ట్ సర్క్యూట్, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రయోగాత్మకంగా వివరించారు. పెద్ద పెద్ద భవనాల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు లిఫ్ట్ వాడవద్దని సూచించారు. అనంతరం దవాఖాన సూపరింటెండెంట్ ప్రతిమా రాజ్, వైద్యసిబ్బందితో కలిసి కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు, లీడింగ్ ఫైర్‌మన్, ఆపరేటర్, ఫైర్‌మెన్లు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో అగ్నిమాపక శాఖ అధికారులు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఆర్మూర్ పట్టణంలోని షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లలో అగ్నిమాపక శాఖ అధికారులు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అగ్నిమాపక కేంద్రం అధికారి మధుసూదన్‌రెడ్డి వివరించారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు తన నామినేషన్ పత్రాలను అందజేస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్

17 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

- ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్ష

వినాయక్‌నగర్, ఏప్రిల్ 19 : నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 17 మంది పట్టుబడగా వారిపై కేసులు నమోదు చేశారు. వారికి ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ కౌన్సెలింగ్ నిర్వహించారు. వాహనదారులను శుక్రవారం నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ ఎదుట హాజరుపర్చారు. 14 మంది వాహనదారులకు రూ.17,600 జరిమానా, మిగతా ముగ్గురికి 2 రోజుల చొప్పున జైలు శిక్ష విధించినట్లు నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ వెల్లడించారు. మద్యం తాగి వాహనాలు నడుపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని పోలీసులు కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రెండురోజుల జైలు

శక్కర్‌నగర్, ఏప్రిల్ 19: బోధన్‌లోని శర్బతీ కెనాల్‌కు చెందిన షేక్ ఇబ్రహీం అనే వ్యక్తికి రెండురోజుల జైలు శిక్ష విధిస్తూ బోధన్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మర్కల పూజిత తీర్పు చెప్పారు. ఈ మేరకు వివరాలను బోధన్ పట్టణ సీఐ వీరయ్య శుక్రవారం వెల్లడించారు. షేక్ ఇబ్రహీం గతంలో రెండుసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడి జరిమానా కట్టాడు. మరోసారి కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడడంతో రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి పూజిత తీర్పు చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవీపేట, ఏప్రిల్ 19: మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నవీపేట ట్రాన్స్‌కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్(ఏడీఈ) జి.సుహాసిని, ఏఈ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవీపేట సబ్‌స్టేషన్ పరిధిలోని అబ్బాపూర్(ఎం), అభంగపట్నం, నవీపేట, స్టేషన్ ఏరియా, ధర్యాపూర్ తండా, పోతంగల్, హన్మాన్‌ఫారం, శ్రీరాంతండా, కమలాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మహంతం, మోకన్‌పల్లి, రెడ్డిఫారం తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్19: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్ట వెనుక ప్రాంతంలో జాతీయ రహదారిపై యూటర్న్ వద్ద ద్విచక్ర వాహనాన్ని బస్సు ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. పడగల్ గ్రామానికి చెందిన వినేశ్ బైక్‌పై వెళ్తున్నాడు. నిజామాబాద్ నుంచి నిర్మల్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు సిద్దుల గుట్ట సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. వినేశ్‌కు గాయాలు కావడంతో స్థానికులు 108 అంబులెన్సుకు సమాచారం ఇచ్చారు. క్షతగాత్రుడికి 108 సిబ్బంది తిరుమలేశ్, రూపేశ్ ప్రథమ చికిత్స అందించి జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక

శక్కర్‌నగర్, ఏప్రిల్ 19: బోధన్ పట్టణ శివారులోని ఇందూర్ ఎంబీఏ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో పలువురు విద్యార్థులకు ఉద్యోగావకాశాలు వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మదన్‌మోహన్ తెలిపారు. ఈనెల 18న పిరమల్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు వారు జాబ్‌మేళాను నిర్వహించారు. సుమారు 300 మంది విద్యార్థులు హాజరు కాగా, 12 మంది పిరమల్ ఫైనాన్స్‌కు, ఏడుగురు ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంకుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో ఇందూర్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ అప్పలనాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అఖండ హరినామ సప్తాహం

కీర్తనలు పాడుతున్న భక్తులు

కోటగిరి, ఏప్రిల్ 19 : పొతంగల్ మండలం కల్లూర్‌లో ఈనెల 16న నుంచి అఖండ హరినామ సప్తాహం కొనసాగుతున్నది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భజన, కీర్తనలు చేస్తున్నారు. 23న ముగింపు సందర్భంగా అన్నదానం చేపడతామని నిర్వాహకులు తెలిపారు.

గ్రాండ్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి సన్మానం

నవీన్‌కుమార్‌ను సన్మానిస్తున్న రిజిస్ట్రార్ యాదగిరి

డిచ్‌పల్లి, ఏప్రిల్ 19 : టీయూలో గిరిజన శక్తి స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్‌లో వర్సిటీ విద్యార్థి నవీన్‌కుమార్ ప్రతిభ కనబర్చాడు. రాష్ట్రంలో 4వ ర్యాంకు రావడంతో రిజిస్ట్రార్ యాదగిరి నవీన్‌కుమార్‌ను శుక్రవారం సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీనూనాయక్, సాగర్‌నాయక్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు శ్రీశైలం, ఉపాధ్యక్షుడు రాజేందర్ పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం అందజేత

సిరికొండ, ఏప్రిల్ 19 : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి సిరికొండ గ్రామానికి చెందిన కట్టాజి మహేశ్ రూ.15 వేలు శుక్రవారం విరాళం అందజేశారు. ఆలయంలో టైల్స్ నిర్మాణానికి విరాళం అందజేసినట్లు తెలిపారు. దాతకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మెగా హెల్త్‌క్యాంప్‌నకు విశేష స్పందన

గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

కోటగిరి, ఏప్రిల్ 19 : మండలకేంద్రంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్, తేళ్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్‌ను శుక్రవారం నిర్వహించారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. హెల్త్ క్యాంప్‌ను లయన్స్ గవర్నర్ పోలవరపు లక్ష్మీ బసవేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పత్తి లక్ష్మణ్, కూచి సిద్ధు, వల్లేపల్లి శ్రీనివాసరావు, మనోహర్, సాయిరెడ్డి, కిశోర్, గాండ్ల శ్రీనివాస్, విఠల్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 19: ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.కిషన్, జిల్లా కోశాధికారి అశోక్ అన్నారు. మండలంలోని చౌట్‌పల్లి, బషీరాబాద్ గ్రామాల్లోని ఉపాధి హామీ పని ప్రదేశంలో శుక్రవారం కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ జాబ్‌కార్డు ఇవ్వాలని, 200 రోజుల పని కల్పించాలని, ప్రతి కూలీకి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త గడ్డపారలు, పారలు ఇవ్వాలని, పనులకు వెళ్లేందుకు ఆటో చార్జీలు ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు వి.సత్తెక్క, అశోక్ పాల్గొన్నారు.

నిజామాబాద్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్19: బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం నామినేషన్ వేసిన సందర్భగా మండలంలోని అంకాపూర్ శివారులోని మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి స్వగృహం నుంచి పార్టీ నాయకులు నిజామాబాద్‌కు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు ద్రోహం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

రెంజల్, ఏప్రిల్ 19: మాదిగలకు నమ్మక ద్రోహం చేసిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీగారి భూమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు.. ఇటీవల నిర్వహించిన జనజాతర బహిరంగ సభలో మందకృష్ణతోపాటు మాదిగలపై సీఎం రేవంత్‌రెడ్డి అసత్యాలు మాట్లాడారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లతో గుణపాఠం చేబుతామని అన్నారు. సమావేశంలో మండల ఇన్‌చార్జి నరేశ్, దగ్గుల బాబురావు, శైలేశ్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

60 ఏండ్ల కాంగ్రెస్ పాలన అవినీతిమయం

- 2జీ, 3జీ స్కామ్ కాంగ్రెస్‌తోనే సాధ్యం
- రేవంత్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ అగ్రనాయకులే కూలుస్తారు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

వినాయక్‌నగర్, ఏప్రిల్ 19 : సీఎం రేవంత్‌రెడ్డి అవినీతి గురించి మాట్లాడుతున్నారని, అవినీతి గురించి మట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలన మొత్తం అవినీతిమయమని ధ్వజమెత్తారు. జిల్లాకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 2జీ, 3జీ స్కాములు కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశ విచ్ఛిన్నతను కోరుకుంటున్నదని ఆరోపించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అని చెప్పి మోసంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న అగ్రనాయకులే రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చడం ఖాయమని జోస్యం చెప్పారు. సమావేశంలో బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎన్నికల అనంతరం హామీలన్నీ అమలు చేస్తాం..

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

బోధన్/మాక్లూర్, ఏప్రిల్ 19: పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని రవి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బోధన్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నిజాం చెక్కెర కర్మాగారాన్ని తెరిపించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు.

అబద్ధాల అర్వింద్‌ను చిత్తుగా ఓడించాలి

గత ఎన్నికల్లో పసుపు బోర్డు మంజూరు చేయిస్తానని చెప్పి మోసం చేసిన అబద్ధాల అర్వింద్‌ను వచ్చే లోక్ సభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. మాక్లూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఎంపీ అర్వింద్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

తాగునీటి సమస్యలు తెలుసుకున్న అధికారులు

ఒడ్డెర కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్19: పట్టణంలోని ఒడ్డెర కాలనీ, జిరాయత్ నగర్ కాలనీల్లో ఇంజినీర్ ఇన్ చీఫ్ (పబ్లిక్ హెల్త్) ఆర్.శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ రాజు శుక్రవారం పర్యటించారు. ఇంజినీర్ ఇన్ చీఫ్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు తెలుసుకునేందుకు కాలనీల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూలు

బాల్కొండ, ఏప్రిల్ 19: మండల కేంద్రంలో ఇంటి పన్ను వసూలుకు శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బిల్ కలెక్టర్లను బృందాలుగా ఏర్పాటు చేశారు. వీరంతా ఉదయం నుంచి ఇంటింటికీ తిరుగుతూ పన్నులు వసూలు చేశారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd,Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to **Rangu Jayasimha** S/o. Rangu Chandramouli, Aged 49 Yrs, Occ: Business R/o.H.No.1-108, Makloor (V), Makloor (M), Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The the open plot No.200, as per G.P.L.P. No. 6/95, lies in Sy. No.171/ñ admeasuring 192.50 sq.Yds or 160.95 Sq.Mtrs situated at Mubarak nagar Village shivar, Nizamabad Mandal, Nizamabad district, (now merged in Municipal Corporation, Nizamabad), under the jurisdiction of Regn. Sub Dist Nizamabad rural and Regn. Dist Nizamabad (Subject matter of the Regd. Sale Deed Doct No.14998/2019 Dtd. 16.12.2019)

As Bounded by: North: Plot No.201 of T.V. Latha **South :** Plot No.199 **East :** 30'-0" wide Road **West :** Open Place.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.58 of 2023
Between
SHRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... Disputant
And
K. Vijay Kumar and others ... Opponents

NOTICE

To
3) T. Vishal, S/o T. Linga Reddy, aged 31 years, Occ: Business, R/o H.No.5-7-71, Khaleelwadi of Nizambad Dist.
Opponents No.3

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-04-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

PUBLIC NOTICE

General public are hereby Informed that my client **Ms. Shriram Finance Pvt. Ltd,** Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Perla Naresh** S/o Perla Narsaiah, Aged 41 Yrs, Occ: Business, R/o H.No.3-7-72, Kotagally, Nizamabad, mortgage of the schedule referred property of Perla Naresh & Perla Naveen (Co- Borrowers). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

The Part of Open Plot Nos.147 & 148 being Part of Sy No.924 of Nizamabad shivar Mandal & Dist Nizamabad admeasuring total area 30'X60'=200 Sq.Yds or 167.22 Sq.Mtrs situated in Ward No.3, Block No.10 at Nyalkal Road, Nizamabad within the limits of Municipal Corporation, Nizamabad under the Jurisdiction of Regn.Sub Dist Nizamabad and Dist.Regn. Nizamabad (Subject matter to the Regd.Sale Deed Doct No.14069/2021 Dt.22.10.2021 SRO Nizamabad)

Bounded as below: North: Part of Plot No.147 **South :** Part of Plot No.148 **East :** 33'-0" wide Road **West :** Plot Nos.141 & 142

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

PUBLIC NOTICE

That the open plots bearing Nos.6 and 7 lies in Sy No.60/ø total area admeasuring 622.22 Sq.Yds or 520.23 Sq.Mtrs situated at Ghanpur Village, shivar or Dichpally Mandal, within the limits of Gram Panchayat Ghanpur, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad.

As Bounded by: North: Land of Vendor **South:** Land of Vendor, **East:** Road **West:** Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

PUBLIC NOTICE

General public are hereby Informed that my client **M/s. Shriram Finance Pvt. Ltd,** Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Gangolla Malkaiah** S/o Gangolla Poshanna, Age 41 Yrs, Occ: Business, R/o. H.No.5-33/11/C2, Linga Samudram Village, Dichpally (M) Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "waived" and not binding on my client company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property. Hence this Notice.

SCHEDULE PROPERTY

The Existing Open place bearing part of Sy. No. 133/ø2/2/1/1/2/2, as per NALA Proce